**Telugu**

# The Spoken Word

by

WILLIAM MARRION BRANHAM

## సాతాను సింహాసనము ఉన్న స్థలము

**("Where Satan's Seat Is")**

పలుకబడిన మాటయే మూలవిత్తనం

# సాతాను సింహాసనము ఉన్న స్థలము
## ("Where Satan's Seat Is")

ప్రకటన 2:12 – "పెర్గములో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము – వాడియైన రెండంచులు గల ఖడ్గము గలవాడు చెప్పు సంగతులేవనగా – సాతాను సింహాసనమున్న స్థలములో నీవు కాపురమున్నావని నేనెరుగుదును. మరియు సాతాను కాపురమున్న ఆ స్థలములో, నా యందు విశ్వాసియై యుండి నన్ను గూర్చి సాక్షియైన అంతిపయనువాడు మీ మధ్యను చూపబడిన దినములలో నీవు నా నామము గట్టిగా చేపట్టి నా యందలి విశ్వాసమును విసర్జింపలేదని నేనెరుగుదును."

బాబెలు ప్రస్తుత బబులోను యొక్క మొదటి పేరుగా ఉన్నది. బాబెలు అనగా తారుమారు అనుభావము. అది మాట రూపకముగా హాము కుమారుడైన కూషు ద్వారా ప్రారంభమైనది. అయితే కూషు కుమారుడును, బలమైన వేటగాడైన నిమ్రోదు ద్వారా ఒక శక్తి గల రాజ్యము గాను, బలమైన చేతి ఆయుధముగాను వచ్చినది. ఆదికాండము 11. వ అధ్యాయము ప్రకారము మరియు పవిత్రమైన ఆ చరిత్ర ప్రకారము నిమ్రోదు, మూడు కార్యములను నెరవేర్చుటకు సిద్ధపడెను. అతడు ఒక బలమైన దేశమును నిర్మించుటకు ఇష్టపడెను. దానినతడు చేశాడు. అతడు తన స్వంత మతమును ప్రచురించుటకు ఇష్టపడెను. దానినతడు చేశాడు. అతని కొరకు ఒక గొప్ప

పేరును స్థాపించుటకు ఇష్టపడెను. దానిని కూడ అతడు నెరవేర్చాడు. అతని నెరవేర్పులు ఎంత చిరస్మరణీయములనగా, లోకపు రాజ్యములన్నిటిలో బబులోను బంగారు శిరస్సుగా పిలువబడినది. ఆ విధముగా యెషయా 14 వ. అధ్యాయములోను, ప్రకటన 17, 18 వ అధ్యాయములోని లేఖనము ద్వారా సాతాను పూర్తిగా గుర్తించ బడినట్లు, అతని మతము పూర్తి ఆధిక్యతను పొంది నిరూపించబడినది. చరిత్ర ద్వారా అది (బబులోను) పూర్తి ప్రపంచమును అన్వేషించినదని మనము నిరూపించ గలము. అది ప్రతి విగ్రహారాధనకును కల్పితము యొక్క మూలమునకును స్థాన మైనది. ఆ దేవుళ్ల పేర్లు అనేక భూభాగములలో ఆ యా ప్రజల యొక్క భాషల ననుసరించి వేరు పడినను వాటన్నింటికిని బబులోను స్థానముగా ఉన్నది. ఆ విధముగా అతడు తన కొరకు ఒక నామమును స్థిరపరచుకొని యుండగా, అతని అనుచరులు ఏమియు మాట్లాడక ఈ నాటి వరకు అనగా యేసు క్రీస్తు తన సహోదరులకు తనను బయలుపడు ప్రస్తుత కాలము వరకు కొనసాగించిరి. అతడు నిమ్రోదు అను పేరున కాక మరొక విధముగా ఈనాటి వరకు గౌరవించబడుతూ, ఆరాధించబడుచున్నాడు. ఈనాడు ఆలయములో తన పూర్వపు పూజార్హమైన స్థితి నుండి కొంచెము వేరు విధముగా ఆరాధించబడు చున్నాడు.

బైబిలు తక్కిన దేశ చరిత్రలను గురించి అధికముగా సంబంధము లేనందున, ఏ విధముగా బబులోను యొక్క సాతాను మతమునకు పెర్గమము స్థానమైనదని, పూర్వపు అపచార బుజావులను వెతకవలసిన అవసరత ఏర్పడినది. ఆ సమా చారముల యొక్క ప్రధాన ఆధారములు ఈజిప్టు దస్తావేజులలోను, గ్రేకీయుల నాగరికత యందును ఉన్నవి. దానికి కారణమేమనగా ఈజిప్టు దేశము తన విజ్ఞాన శాస్త్రమును గణితమును కల్దీయుల యొద్ద నుండి పొందినది. ఆ తరువాత గ్రీకు దేశము ఈజిప్టు నుండి పొందినది. ఇప్పుడు, ఆ యాజకులు ఈ విజ్ఞాన శాస్త్రమును బోధించుట ద్వారాను, ఈ విజ్ఞానము, మతము యొక్క ఒక భాగముగా ఉండి నందునను ఏ విధముగా ఈ రెండు దేశాలలో బబులోను తన ఆధిక్యతను, బలమును పొందుటకు మూలముగా ఉండినదో మనము తెలిసికొనగలము. ఒక దేశము మరొక దేశమును జయించినప్పుడు ఆ మొదటి దేశము యొక్క మతము ఓడిపోయిన దేశపు

మతముగా వచ్చును. అందువలన గ్రీకులు బబులోనీయుల నక్షత్ర సూచనలను నేర్చి యుండిరి. మరియు ఆ పురాతన ఈజిప్టు దస్తావేజులలో ఐగుప్తీయులు తమ బహు దేవతారాధన జ్ఞానమును గ్రీకులకు ఇచ్చినట్లు తెలియుచున్నది. ఆ విధముగా బబులోను మర్మములు దేశము నుండి దేశమునకు ప్రాకుచూ చివరకు రోమాలోను, ఇండియాలోను, చైనాలోను, మరియు ఉత్తర, దక్షిణ అమెరికాలోను వెళ్లినందున అలాంటి ఆరాధన మూలములను మనము అక్కడ చూడగలుగు చున్నాము.

పూర్వపు చరిత్రలు, ఈ బబులోను మతము ఖచ్చితముగా ఈ భూమిపై నున్న పూర్వపు ప్రజల మతము కాదని బైబిలుతో అంగీకరించు చున్నవి. ఆది విశ్వాసము నుండి మొదటిగా తొలగి పోయినది. అయితే అది ఆదియందున్నది కాదు.. చరిత్రకారులు "వికిన్‌సన్", మాలెట్ మొదలగు వారు పురాతన దస్తావేజుల నుండి తెలిసికొనినదేమనగా ఒకప్పుడు ఈ భూమి మీద ఉన్న ప్రజలందరు ఒక్క దేవుని యందు విశ్వసించి యుండిరి. ఆయన అతి ఉన్నతుడై, నిత్యుడై, కనబడని వాడుగా తన నోటి నుండి మాటను పలుకుట ద్వారా, సమస్తమును ఉనికి లోనికి వచ్చినవి. ఆయన తన స్వభావమందు ప్రేమించుచు, మంచిగాను, నీతిగాను ఉన్నాడు. అయితే సాతాను తాను చేయగలిగినంత చెడును చేయుచు, మనుష్యుల హృదయాలను చెడుపుట వలన వారు సత్యమును త్రోసివేయునట్లు చేసెను. వాడును దేవుని వలె ఆరాధించబడుటకు అన్ని వేళల ప్రయత్నించెను. దేవుని సేవించు వారిని లేక దేవుని సృష్టిని దేవుని నుండి దూరపర్చుచు తన వైపునకు ఆకర్షించు కొనెను. ఆ విధముగా తన్ను తాను హెచ్చించుకొనెను. అతడు ఖచ్చితముగా తన మతమును ప్రపంచ మంతటను వ్యాపింపచేయు తన వాంఛను నెరవేర్చెను. ఇది రోమీయులకు వ్రాసిన పత్రికలో దేవుని చేత నిశ్చయింపబడెను. "వారు దేవుని యెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచలేదు. కృతజ్ఞతాస్తుతులు చెల్లింప లేదు గాని తమ వాదముల యందు వ్యర్థులైరి. వారి అవివేక హృదయము అంధకారమయమాయెను. తాము జ్ఞానులమని చెప్పుకొనుచు బుద్ధిహీనులైరి . ... సృష్టికర్తకు ప్రతిగా సృష్టియును పూజించి సేవించిరి." జ్ఞాపకముంచుకొనుడి, సాతాను దేవుని సృష్టియై యున్నాడు. (ఉదయ నక్షత్రము – Son of Morning) ఆ విధముగా ఒకప్పుడు సత్యము

మానవుల మధ్య వ్యాపించి యుండినది. అందరు ఆ ఒక్క సత్యమును కలిగి యుండిరి. ఆ తరువాత విస్తారమైన సమూహము దేవుని నుండి దూరపడినప్పుడు, పాప భూయిష్ట ఆరాధన విధానము లోకమంతయు వ్యాపించినది. చరిత్ర యందు షేము సంతానము మారని సత్యము తట్టు నిలచుట ద్వారా, సాతాను యొక్క అబద్ధమునకు సత్యమును విడిచి తిరిగి పోయిన హాము సంతానమును పూర్తిగా ఎదిరించినది.

దీనిని వివరించుటకు మనకు సమయము లేదు. ఇది కేవలము ఈ రెండు మతములను మీరు చూడగలుగునట్లు వ్రాయబడినది. ఆ దుష్టత్వము ప్రపంచ మంతయు వ్యాపించినది.

ఏక దేవారాధన బబులోనులో బహు దేవతారాధనగా మారి పోయినది. సాతాను యొక్క అబద్ధము, దాని మర్మములు దేవుని సత్యమునకు, దేవుని మర్మములకు వ్యతిరేకముగా ఆ పట్టణమందు నిలచినది. సాతాను నిజముగానే ఈ ప్రపంచ దేవుడిగా నిలచాడు. తాను మోసపరచిన ప్రజలకు, తానే ప్రభువని నమ్మించుచు వారి ఆరాధనను ఆకర్షించాడు.

ఆ బహుదేవతారాధన మతము, శత్రువుదై త్రిత్వ సిద్ధాంతముతో ప్రారంభ మైనది. అక్కడే ప్రాచీనమందు, "ఒక్క దేవునిలో ముగ్గురు వ్యక్తులు" అను తలంపు ఉత్పన్నమైనది. దీనిని మన ఆధునిక మేధావులు గుర్తించకపోవుట ఎంతో ఆశ్చర్యము. వారి పూర్వీకుల వలెనే వారును సాతాను అబద్ధమును నమ్ముచు, వారింకను దైవత్వములో ముగ్గురు వ్యక్తులున్నారని నమ్ముచున్నారు. ఈ లేఖనమందు ఒక్క స్థలమందైనను అటువంటి సిద్ధాంతమునకు ఆధారమున్నట్లు చూపలేరు. హాము సంతానము వారి యొక్క సాతాను ఆరాధనను వెంబడించుచు, ముగ్గురు దేవుళ్ల ప్రారంభ తలంపునకు సంబంధించి యున్నారు. అయితే షేము సంతానములో ఆ విధపు ఆరాధన సూచనలకు సంబంధించిన ఒక్క గురుతు కూడా లేదు. హెబ్రీయులు విశ్వసించిన దానిలో ఏలాంటి ఆశ్చర్యము లేదు. "ఓ, ఇశ్రాయేలు వినుము. నీ ప్రభువైన దేవుడు అద్వితీయుడు" (ఒక్క దేవుడు). దైవత్వములో ముగ్గురు వ్యక్తు

లున్నారా? అబ్రాహాము, షేము యొక్క సంతానమై ఆదికాండము 18 వ అధ్యాయములో ఒక్క దేవుని మరియు ఇద్దరు దేవదూతలతో చూచెను.

ఇప్పుడు ఏ విధముగా ఈ త్రిత్వము విశదీకరించబడినది? అది ఒక ముక్కోణము ద్వారా, ఈనాడు రోములో విశదీకంరిచబడునట్లుగానే విశదీకరించబడినది. అది ఎంతో ఆశ్చర్యము. హెబ్రీయులు అలాంటి తలంపు కలిగి యుండ లేదు. ఇప్పుడు ఎవరు వాస్తవమైన వారు? హెబ్రీయులా లేక బబులోను వారా? ఆసియాలో ఈ ముగ్గురు దేవుళ్ల బహుదేవతారాధన, ఒక్క శరీరములోని మూడు శిరస్సుల రూపములో వచ్చినది. మూడు తత్వములుగా అతడు తెలుపబడెను. ఇండియాలో వారు ఒక్క దేవుని మూడు రూపములలో వారి హృదయమందు చూచుచున్నారు. అది ఆ ఆధునిక ఈ దినపు వేదాంతమునకు మంచిగా ఉండును గాని, జపానులో ఆ గొప్ప బుద్ధునికి, మనము పూర్వము వివరించినట్లే మూడు శిరస్సులున్నవి. అయితే దీనంతటి నుండి బయలుపడినదేమనగా దేవుని యొక్క త్రిత్వ తలంపు మూడు విధములుగా ఉన్నది. 1. ఆ వృద్ధుని యొక్క శిరస్సు తండ్రియైన దేవుని సూచించు చున్నది. 2. ''విత్తనము'' ను గుర్తించు మర్మము మర్మముల వృత్తము కుమారుని సూచించు చున్నది. 3. ఆ పక్షి (పావురము) యొక్క రెక్కలు మరియు తోక. ఇక్కడ తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ యొక్క సిద్ధాంతమున్నది. అది దైవత్వములో ముగ్గురు వ్యక్తులుగా అది ఒక వాస్తవమైన త్రిత్వము. దానినే మీరు రోమునందును చూడగలరు. ఇప్పుడు మిమ్ములను ఒకటి అడుగనీయుడి. సాతాను మరియు వాని యొక్క ఆరాధికులు వాస్తవముగా విశ్వాసమునకు తండ్రి (అబ్రాహాము) కన్నను, అతని సంతానమున కన్నను, అధిక సత్యపు బయలుపాటును కలిగి యున్నారనుట ఆశ్చర్యముగా లేదా? సాతాను ఆరాధికులు దేవుని పిల్లల కన్నను అధికముగా తెలిసి యుండుట ఆశ్చర్యముగా లేదా? దానినే ఈనాటి ఆధునిక వేదాంత పండితులు త్రిత్వమును గురించి చెప్పుటకు ప్రయత్నించు చున్నారు. దీనిని జ్ఞాపకముంచుకొనుడి. ఈ వ్రాసి యుంచబడిన వన్నియు నిజమును గాను మరియు సాతాను అబద్ధికుడును, అబద్ధములకు జనకుడునై యున్నాడను మాట వాస్తవముగా యున్నది. వాడు ఏ వెలుగుతో వచ్చినను అది ఒక అబద్ధమైయున్నది. అతడు ఒక హంతకుడు. అతని త్రిత్వ సిద్ధాంతము

జనములను నాశనము చేసినది. యేసు వచ్చు వరకు నాశనము చేయుచునే యుండును.

చరిత్ర ప్రకారము ఈ తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ అను తలంపును కలిగి యుండు ఒక మార్పు వచ్చుటకు ఎంతో కాలము తీసికొన లేదు. సాతాను మెట్టు మెట్టుగా వారిని సత్యము నుండి దూరపరచినది. ఇప్పటి దైవత్వము యొక్క పూర్తి తలంపు ఏదనగా 1. నిత్యత్వపు తండ్రి 2. మానవ తల్లిలో అవతరించిన దేవుని ఆత్మ. [ అది మిమ్ములను యోచింప చేయుచున్నదా? ] 3. ఒక పరిశుద్ధ కుమారుడు, అనగా అవతరించిన ఫలము. (స్త్రీ సంతానము)

అయితే సాతాను (దయ్యము) ఇంకను తృప్తి పొందలేదు. పరోక్ష మార్గములోనే గాక, అతడు ముఖాముఖిగా ఆరాధించబడలేదు. అందువలన అతడు ప్రజలను ఇంకను సత్యము నుండి దూరపర్చాడు. అతని మర్మములు, అనగా తండ్రియైన దేవుడు మానవ కార్యములలో నిశ్శబ్దముగా నుండునని తెలుపుట ద్వారా, అతడు (సాతాను) నిశ్శబ్దములో చక్కగా ఆరాధించబడుటకు అది ప్రారంభమైనది. నిజమునకు వీలుపడినంత వరకు తనను మరుగు చేసికొనుటయే జరిగినది. ఈ సిద్ధాంతము లోకమంతయు ప్రబలినది. ఈనాడు ఇండియాలో సృష్టికర్తయైన ఆ గొప్ప మౌన దేవుని ఆలయములు కొన్ని ఉన్నవి.

సృష్టికర్తయైన తండ్రిని ఆరాధించవలసిన అవసరత లేనందున స్వభావికముగా "తల్లి బిడ్డను" ఆరాధించుటకు సాగిపోయినది. అది పూజింపబడునదిగా మిగిలి పోయినది. ఈజిప్టు నందును అలాంటి తల్లి, కుమార కలియిక ఇసీస్ (Isis) ఓసిరీస్ (Osiris) అని పిలువబడుచున్నది. ఇండియా దేశములో ఇసి (Isi) మరియు ఈశ్వరుడు (Iswara) అని పిలువబడుచున్నది. (ఆ పేర్లు సమానముగా ఉండుటను గమనించుడి). ఆసియాలో అది, సైబెలె (Cybele) డెయోయిస్ (Deoius) అని పిలువబడుచున్నది. రోమాలోను, గ్రీస్తులోను, చైనాలోను ఒక్కటిగా ఉన్నది. మంచిది. ఊహించండి. కొందరు రోమను కాథలిక్ సేవకులు చైనాలో ప్రవేశించిన వెంటనే అక్కడ మాడొన్నా మరియు ఆమె బిడ్డను చూచినప్పుడు ఆ బిడ్డ శిరస్సుపై

కాంతి కిరణములు వెలువడు చున్నట్లుండినది. ఆ ప్రతిమ, కొన్ని ముఖ భావనల వ్యత్యాసములతో "వాటికన్" పట్టణమునకు మార్చుకొనబడినది.

ఇప్పుడు ఆ నిజ తల్లి, బిడ్డను కనుగొనుట మనకు తగి యున్నది. ఆ పూర్వపు బబులోను దేవతయైన తల్లి "సెమిరామిస్", (Semiramis) తూర్పు దేశములో "రెయా" (Rhea) అని పిలువబడినది. ఆమె తన చేతిలో ఒక బిడ్డను పట్టుకొని యుండును. అది బిడ్డగా ఉన్నప్పటికిని, ఎత్తైయిన వాడుగా, బలశాలిగా, చక్కని వానిగా, ముఖ్యముగా స్త్రీలను ఆకర్షించు వానిగా వర్ణించబడినది. యెహెజ్కేలు 8:14 లో అతడు "తమ్మూజు" (Tammuz) అని పిలువబడెను. సాంప్రదాయ రచయితలలో అనేకులు అతనిని "బక్యూస్" (Bacchus) అని పిలిచారు. బబులోనీయులు అతనిని నైనస్ (Ninus) అని పిలచే వారు. అయితే చేతిలో ఉన్న బిడ్డగా గుర్తించుటకు కారణమేమి? అయినను అతడొక గొప్ప శక్తి గల మనిషిగా ఉండి, "భర్త మరియు కుమారునిగా" (Husband-Son) తెలుపబడెను. అతని బిరుదులలో ఒకటి "తల్లి యొక్క భర్త" (Husnand of mother) ఇండియా దేశములో ఇసీ—ఈశ్వరుడుగా ఆ ఇద్దరు తెలుపబడి యున్నారు. అతడు (ఆ భర్త) తన స్వంత భార్య ఎదను ఆనికొని యున్న బిడ్డగా గుర్తింపబడెను.

ఆ విధముగా ఆ "నైనస్" (Ninus) చరిత్రను సరిపోల్చినప్పుడు బైబిలులోని నిమ్రోదు (Nimrod) ఆది కాండములో లెక్కించబడెను. పాంపియస్ ఇలా చెప్పాడు. "అస్సిరియా యొక్క రాజైన "నైనస్" తన ఆక్రమించు వాంఛతో పురాతన "ఆధునిక" మార్గములను మార్చెను. **తన పొరుగు వారిపై దండెత్తిన వారిలో అతడే మొదటి వాడు.** అతడు అస్సిరియా నుండి, లిబియా వరకు దండెత్తి ఆ దేశములను జయించాడు. ఎందుకనగా వారికి యుద్ధ ప్రావీణ్యత లేదు. డియోడరస్ అను నతడు ఇలా చెప్పాడు, "చరిత్రలో ఉదహరించబడిన పురాతన రాజులలో నైనస్ మొదటి వాడు. యుద్ధ వాంఛ కలిగి యున్నందున అనేక యవ్వనులను యుద్ధ కళలో ప్రావీణులనుగా చేశాడు. బబులోను పట్టణము లేక ముందే బబులోను దేశమును తన స్వాధీనమునకు తెచ్చు కున్నాడు." ఆ విధముగా ఈ నైనస్ అనువాడు బబలోనులో గొప్పవాడుగా ప్రారంభించి బాబెలును కట్టించి, అస్సిరియాపై దండెత్తి దాని రాజాయెను. అక్కడ

నుండి అనేకముల్లైన ప్రాంతములకు వెళ్లెను. అక్కడ వారు యుద్ధముల నెరుగరు. అందు వలన సాధారణముగా జీవించు వారుగా ఉండిరని పొంపియస్ అను (రచయిత) చెప్పు చున్నాడు. ఇప్పుడు ఆది 10:10 లో నిమ్రోదు రాజ్యమును గురించి మాట్లాడుచూ ఇలా చెప్పు చున్నది. "షీనారు దేశములోని బాబెలు, ఎరెకు, అక్కదు, కల్నే అను పట్టణములు అతని రాజ్యమునకు మొదలు" ఆ దేశములో నుండి అష్షూరుకు బయలుదేరి వెళ్లి, నీనెవెకును, రహెాబోతీరును, కాలహును . . . కట్టించెను." అయితే ఇక్కడ తర్జుమా చేయువారు "అష్షూరు" అను పదమును క్రియా వచనముగా వ్రాసి పొరపాటు చేశారు. కాని అది నామ వాచకము. కల్దీ భాషలో "అష్షూరు" అనగా "బలపరచుటకు" అను భావము. ఆ విధముగా అది నిమ్రోదును సూచించు చున్నది. ఎందుకనగా అతడు (అనేక రాజ్యములను కట్టించుట ద్వారా స్థిరపడి, ప్రపంచములో మొదటి సైనిక దళమును తర్భీదు చేసి గొప్ప వేటగాడుగా తయారు చేయుట ద్వారా) బలవంతుడాయెను. షీనారుకు ఆవలి వైపునకు తన గొప్ప బలమైన సైన్యముతో వెళ్లి దేశములను జయించి నీనెవెను, తక్కిన పట్టణములను కట్టించెను. "నీనెవె" అని తన పేరును బట్టి ఆ పట్టణమునకు పేరు పెట్టెను. ఈ నాటికిని ఆ పట్టణపు శిథిలాలలో అనేక భాగములు "నిమ్రోదు" అని పిలువబడు చున్నవి.

నైనస్ ఎవ్వరిని మనము కనుగొనినందున, అతని తండ్రి ఎవ్వరిని కనుగొన వలసి యున్నది. చరిత్ర ప్రకారము బబులోను స్థాపకుడు "బేలు" (Bel) ఇక్కడ మనము గుర్తించవలసినదేమనగా "బేలు" ఆ ఉద్యమమును ప్రారంభించినను, అతని కుమారుడైన నైనస్ దానిని స్థాపించి, మొదటి రాజాయెను కాని లేఖనము ప్రకారము నిమ్రోదు తండ్రి కూషు. "కూషు నిమ్రోదును కనెను" (ఆది 10:8) ఇంత మాత్రమే కాదు గాని "హాము కూషును కనెనని" చూచు చున్నాము. ఈజిప్టు నాగరికతలో "బేలు," "హెర్మెస్" అని పిలువబడు చున్నాడు. హెర్మెస్ అనగా **"హాము కుమారుడు"** చరిత్ర ప్రకారము హెర్మెస్ అనువాడు గొప్ప విగ్రహారాధన ప్రవక్త. దేవతల భాషలకు తర్జుమా దారుడు. అతను పిలువబడు మరొక పేరేదనగా "మెర్క్యురీ" (Mercury) (అపొ॥ కార్య. 14:11-12 చదువుడి.) (మిథుడు లేక సారథుడు)

హైజినస్ (అను రచయిత) చెప్పునదేమనగా, బేలు, హెర్మెస్, మెర్క్యురీ అని పిలువబడుచు ప్రఖ్యాతిగా తెలియబడిన దేవుడు. "అనేక కాలములలో ప్రజలు "జోవ్" యొక్క ప్రభుత్వము క్రింద యుండిరి. (రోమను జోవ్ కాదు గాని రోమను చరిత్రకు ముందున్న హెబ్రీయుల యెహోవా) పట్టణములు, చట్టములు ఏవియు లేక అందరు ఒక్క భాషను మాట్లాడు చుండిరి. అయితే ఈ బుధుని (మెర్క్యురీ) తరువాత (అనగా బేలు లేక కూషు) మనుష్యుల బాషలకు భావములను చెప్పుటకు ప్రారంభించాడు. (భావములను చెప్పు వారికి "హెర్మెటేటస్" అని పిలచే వారు.) అతడు దేశములను భాగించాడు. అప్పుడు సంబంధము తెగిపోయినది" అని చెప్పు చున్నాడు. దీని నుండి చూడగలిగినదేమనగా ఆ "బేలు" లేక "కూషు," నిమ్రోదు తండ్రి, నిజ దేవుని నుండి ప్రజలను ఉత్సాహపరచి దేవతలను అనుసరించుటలో మరొక మతమునకు ప్రజలను కొనిపోయాడు. తన కుమారుడు నిర్మించిన గోపురము వైపుకు వెళ్లునట్లు ఉత్సాహపరిచాడు. ఈ ఉత్సాహమే వారిలో తారుమారును తెచ్చి, మనుష్యులలో విభాగము లేర్పడినవి. అందువలన అతడు "భావములు చెప్పువాని గాను, తారు మారు చేయువాని గాను" ఉండెను.

అప్పుడు కూషు బహు దేవతారాధన విధానమునకు తండ్రిగా ఉండెను. మనుష్యులు మనుషుని దేవునిగా పూజించు నప్పుడు, అతడు దేవుళ్ల తండ్రి అయ్యాడు. ఇప్పుడు "కూషు" "బేలు"గా పిలుచబడెను. రోమను పురాణములో అనగా కల్పిత గాథలలో "బేలు" "జేనస్" గా పిలువబడెను. అక్కడ అతని ముఖము రెండు ముఖములతోను, తన చేతిలో దండముతోను ఉండును. ఆ దండముతో ప్రజలను మిశ్రితము చేసి చెదరిపోవునట్లు చేసెను. ఓవిడ్ అను రచయిత వ్రాస్తూ, "జేనస్" తనను గురించి చెప్పినదేమనగా, "పూర్వీకులు నన్ను చావోస్" అని పిలచారు. "చావోస్" అనగా సృష్టికి ముందున్నది. ఆ విధముగా బైబిలులోని కూషు ఆదిలో ఉండిన ఏక దైవారాధనకు వ్యతిరేకముగా పోరాడి, బేలు, బేలస్, హెర్మెస్ జేనస్ మొదలగు పేర్లతో పూర్వీకులలో పిలువబడెను. అతడు దేవతల నుండి ప్రజలకు ప్రత్యక్షతలను, భావములను తెచ్చు అభిప్రాయము కలిగి యుండెను. ఆ విధముగా చేయుట ద్వారా దేవుని ఉగ్రత ప్రజలపై వచ్చి వారిని చెదరి పోవునట్లు చేసినది. ఆ విధముగా వేరుబాట్లు, తారుమార్లు వచ్చినవి.

ఇంత వరకు బహు దేవతారాధన లేక అనేక దేవుళ్లను ఆరాధించు విధానము ఎలా వచ్చినదో చూచాము. అయితే కూషు "దేవుళ్ల తండ్రి" యని పిలువబడెనని మనము ఉదహరించిన దానిని మీరు గమనించారా? పురాతన పురాణములలో దేవుళ్లు మానవులతో గుర్తింపబడుటను గమనించారా? అక్కడ నుండియే చనిపోయిన వారిని ఆరాధించు ఆరాధన వచ్చినది. కావున ఈ మరణించిన వారిని ఆరాధించు ఆరాధన కొంత చరిత్రలో పరిశీలించాము. మంచిది. కూషు ముగ్గురు దేవుళ్ల ఆరాధనను అనగా తండ్రి, కుమార, ఆత్మ, అను వాటిని తెచ్చి పరిచయము చేసెను. ఈ మూడు దేవుళ్లు సమానులే. అయితే స్త్రీ సంతానము వచ్చుట అతడెరిగి యుండెను. అందువలన ఒక స్త్రీ మరియు ఆమె సంతానము కనబడవలసి యున్నది. నిమ్రోదు మరణించినప్పుడు ఇది నెరవేరినది. అతని భార్య "సెమిరామిస్" అతనిని ఆరాధించినది. ఆ విధముగా కుమారునికి తల్లిగాను, దేవతలకు తల్లిగాను తనను చేసికొనినది. (రోమను సంఘము మరియమ్మను చేసినట్లే జరిగినది. ఆమె పాపము లేనిదని, దేవునికి తల్లియని వాదింతురు) ఆమె (సెమిరామిస్) నిమ్రోదును "జెరోషా" అని పిలచినది. దానికి "స్త్రీ యొక్క వాగ్దాన సంతానములు" అని అర్థము.

అయితే కుమారుని కన్నను ఆ స్త్రీ అధికముగా ఆకర్షించబడుటకు ఎంతో కాలము పట్టలేదు. ఆ తరువాత కాళ సర్పమును త్రొక్కుచున్నట్లు ఆమెను చిత్రించిరి. వారెమెను "పరలోకపు రాణి" అని పిలచిరి. ఆ విధముగా ఆమెకు దైవత్వమును ఆపాదించిరి. ఈనాడును యేసు తల్లియైన మరియ నిత్యత్వమునకు ఎత్తబడి, సెప్టెంబరు 1964 లో వాటికన్ పట్టణమందు మరియకు లేని ఒక గొప్పతనము నిచ్చుచు, ఆమెను "విశ్వాసులకు తల్లి" అనుచూ, లేక "సంఘము యొక్క" తల్లి అనుచున్నారు. ఎప్పుడైనను బబులోను మతమందు సాంప్రదాయ పూర్వీకులను ఆరాధించుట ఉండి నట్లయిన, అది రోమను సంఘము యొక్క మతముగానే ఉన్నది.

బబులోనులో పూర్వీకులను ఆరాధించుటయే కాదు గాని వారు ప్రకృతిని గూడా ఆరాధించిరి. బబులోనులో సూర్యచంద్రులు దేవుళ్లుగా గుర్తించబడిరి. ప్రకృతిలో ముఖ్యమైనదిగా వెలుగును, ఉష్ణమును ఇచ్చుచు, ఆకాశములలో అగ్ని గోళముగా కనబడునది సూర్యుడొక్కడే. ఆ విధముగా ఆ ప్రధాన దేవతగా సూర్యుని "బయలు"

దేవతగా పిలచిరి. పలుమారు ఆ సూర్యుడు జ్వాలా వృత్తము వలె చిత్రించబడి, ఆ వృతము నందు సర్పము కనిపించు చుండును. ఆ తరువాత సర్పము సూర్యుని యొక్క ఆకారముగా ఆరాధించబడెను. ఆ విధముగా సాతానుని వాంఛ పరిపూర్ణమాయెను. అతడు దేవుని వలె ఆరాధించబడెను. అతని సింహాసనము స్థిరపరచబడెను. అతని సేవకులు అతనికి తలలు వంచిరి. అక్కడ పెర్గమములో జీవించు సర్పము రూపములో ఆరాధించబడు చున్నది. అది హవ్వను మాత్రము కాదు గాని అధికమైన మానవాళిని మోసపుచ్చినది.

అయితే బబులోను సాతాను సింహాసనమైన యెడల పెర్గమము ఏ విధముగా సాతాను సింహాసనమైనది? దానికి జవాబు మరలా చరిత్రలో ఉన్నది. బబులోను, మాదీయులు పారశీకులకు లోబడినప్పుడు ఆ రాజు యాజకునిగాను ఉండెను. అట్టాస్ అనువాడు పట్టణమును విడిచి పెర్గమమునకు తన యాజకులతో తన పవిత్ర మర్మములతో వెళ్లెను. అక్కడ తన రాజ్యమును రోమను సామ్రాజ్యమునకు వెలుపల స్థాపించి, సాతాను పరామర్శలో అభివృద్ధి చెందెను.

ఇది బబులోను మతపు చరిత్ర యొక్క కొద్ది సంగ్రహముగా, అది ఏ విధముగా పెర్గమమునకు వెళ్లినదో వివరించబడినది. అనేక ప్రశ్నలు, జవాబు లేకయే విడవబడినవి. అయితే మనకు కొంత వెలుగు కలుగునట్లు ఇవి చెప్పబడినవి. అయితే చరిత్ర గురించి తెలిసికొనుట దీని ఉద్దేశము కాదు. గాని వాక్యమును గ్రహించుటకు ఇది సహాయ పడునను ఉద్దేశము కలిగి యున్నది.

* * *

**S. దానియేల్ సంపత్ కుమార్**
**డోర్ నెం: 147, తిరునిలై కాలని,**
**విచూర్ పోస్ట్, చెన్నై-600103**




*for books contact :*

**S.DANIEL SAMPATH KUMAR**
*No. 147, Thirunilai colony ,*
*vichoor post , chennai - 600 103*
*E-Mail : sdanielsampathkumar@gmail.com*
*Website : danielendtimebooksministry.org*
*Phone No :* 99419 74213 , 96001 71260